

31 నుంచి ఉర్సు ఉత్సవాలు

బెల్లంపల్లి, జూలై 28: తాండూర్‌లోని దర్గా వద్ద బుధ, గురువారల్లో ఉర్సు ఉత్సవాలు నిర్వహించనున్నామని ఎండీ ఈసా, ఎండీ ఇద్రిస్ అన్నారు. స్థానికంగా ఆదివారం వారు మాట్లాడుతూ ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి రూ. 25 వేలు అందజేశారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సిరంగి శంకర్, ఉర్సు ఉత్సవ కమిటీ సభ్యులుమహ్మద్ ఖలీల్, అత్తర్ హుస్సేన్, శంకర్, హైమద్, సత్యం, నవాబ్‌ఖాన్, ఆదంఖాన్, నియాజ్ అలీ, సబ్దర్, ముజ్జు, సజ్జు, సంతోష్, మహేందర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సత్యదేవుడిని దర్శించుకున్న డీసీపీ కుటుంబసభ్యులు



డీసీపీ భాస్కర్ దంపతులను సన్మానిస్తున్న అర్చకులు

దండేపల్లి, జూలై 28: దండేపల్లి మండలం గూడెం శ్రీసత్యనారాయణస్వామి దేవస్థానంలో మంచిర్యాల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీసు ఎగ్గడి భాస్కర్ కుటుంబ సభ్యులు ఆషాఢ మాసం బోనాల సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా డీసీపీ దంపతులు, కుటుంసభ్యులను పూర్ణకుంభంతో ప్రధానాలయం వరకు వేదపండితులు మంత్రోచ్ఛరణతో ఘనంగా స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేసి స్వామి వారి శేషవస్త్రాంతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, లక్షెట్టిపేట సీఐ అల్లం నరేందర్, ఎస్సై ఉదయ్‌కిరణ్, పోలీసు సిబ్బంది, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా బోనాలు



ముల్కల్లలో బోనాలతో తరలివెళ్తున్న మహిళలు

హాజీపూర్, జూలై 28: జిల్లాలోని పలు చోట్ల ఆదివారం బోనాలు నిర్వహించారు. మండలంలోని ముల్కల్ల గ్రామంలో గంగపుత్ర సంం ఆధ్వర్యంలో ఆదివారం గంగమ్మ తల్లి బోనాలను ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్లతో మహిళలు నెత్తిన బోనమెత్తి ఊరేగింపుగా గోదావరి నది తీరానికి చేరుకుని గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హిజ్రాలు పాల్గొని బోనాలు ఎత్తుకుని నృత్యాలు చేశారు. యేటా గంగమ్మ తల్లికి బోనాలను నిర్వహించడం ఆనవాయితీ అని తెలిపారు. కార్యక్రమంలో గంగపుత్ర సంఘం పెద్ద బోరె లింగయ్య, ధర్మాజీ, అర్జయ్య, మల్లయ్య, అంజయ్య, గారె తిరుపతి, , భీమయ్య, రాజేందర్, వెంకటేష్, రమేష్, రాజలింగు పాల్గొన్నారు.

మంచిర్యాల అర్బన్: పట్టణంలోని గౌతమేశ్వర ఆలయ సమీపంలోని గోదావరి నదీ తీరంలో ఆదివారం వాడబలిజ సేవా సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బోడెంకి మహేష్ అధ్యక్షతన గంగాదేవికి ఘనంగా పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడెంకి చందు, జిల్లా ప్రధాన కార్యదర్శి పానెం కుమార్, ఉపాధ్యక్షుడు పిట్టల దశరథం, కోశాధికారి గగ్గూరి రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల కలెక్టరేట్: జిల్లా కేంద్రంలో రెడ్డి కాలనీలో ఆదివారం బోనాలను ఘనంగా నిర్వహించారు. బోనాలతో పోచమ్మ తల్లి ఆలయం నుంచి పోతరాజుల విన్యాసాలతో ఐబీ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆలయంలో బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బోడ ధర్మేందర్,రీనా స్థానికులు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జైపూర్: మండలంలోని ఇందారం కట్ట మైసమ్మకు ఆదివారం గంగపుత్ర బోనాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకుని శోభాయాత్రగా వెళ్లి కట్ట మైసమ్మకు బోనాలు సమర్పించి పూజలు చేశారు.

బెల్లంపల్లి: పట్టణంలోని 24వ వార్డు అంబేద్కర్ రడగంబాల బస్తీలో గల పోచమ్మ తల్లి, నల్ల పోచమ్మ తల్లి ఆషాఢ బోనాల జాతరను ఆదివారం కౌన్సిలర్ దామెర శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకుని ఆలయానికి వెళ్లి బోనాలు సమర్పించారు.

కాసిపేట: ఆషాఢమాసం బోనాల పండగను ఆదివారం సోమగూడెంలో ఘనంగా నిర్వహించారు. మైసమ్మదేవాలయం వరకు మహిళలు బోనాలు నెత్తిన పెట్టుకుని వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు.

ఏసీసీ: ఆషాఢమాసంలో దేవతలకు బోనాలు సమర్పించడం తెలంగాణ ఆనవాయితీ అని మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని పాత మంచిర్యాల మడేలయ్య స్వామి ఆలయంలో నిర్వహించిన బోనాల కార్యక్రమంలో మహిళలతో కలిసి పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పెంట రజిత తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మైసమ్మకు పూజలు

జన్నారం, జూలై 28: మండలంలోని కలమడుగు గ్రామంలోని గోదావరి ఒడ్డున నూతనంగా నిర్మించిన రోడ్డు మైసమ్మకు ఆదివారం ఫోర్ వీలర్ ఓనర్ అసోసియేషన్ నాయకులు ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం బోనం సమర్పించారు. కార్యక్రమంలో నీలేష్, రాజన్న, సతీష్, లక్ష్మణ్, రాజేశం,రాజన్న, అశోక్, నవీన్, రాజేందర్, సత్యనారాయణ, బాలరాజ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

మంచిర్యాల అర్బన్, జూలై 28: పట్టణంలోని ఎల్ఐసీ కాలనీలో ఆదివారం జరిగిన బోనాల జాతరలో మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను పర్మినెంటు చేయాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేష్‌ఖన్నా



మాట్లాడుతున్న ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేష్‌ఖన్నా

మంచిర్యాల కలెక్టరేట్, జూలై 28: రాష్ట్ర వ్యాప్తంగా నేషనల్‌హెల్త్‌మిషన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులందర్నీ వెంటనే ప్రభుత్వం పర్మినెంటు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేష్‌ఖన్నా కోరారు. జిల్లా కేంద్రంలోని సీపీఐ పార్టీ కార్యాలయలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్‌హెచ్‌ఎంలో దాదాపు 17 మంది ఉద్యోగులు గత కొన్నేళ్లుగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారని తెలిపారు. కాంట్రాక్టు వైద్యులను ఎలాంటి పరీక్ష లేకుండా రెగ్యులర్ చేశారని, అలాగే ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులందర్నీ పర్మినెంటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం 150 మంది ఉద్యోగులు ఏఐటీయూసీలో చేరగా వారికి కండువాలు కప్పారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు, నాయకులు బాపు యాదవ్, కలీందర్, మహేందర్, శరత్‌బాబు, అప్సర, సందీప్, సరిత, సంధ్య, రాణి, దేవా, మహేందర్, రాజుగౌడ్, కీర్తి, అంజలి, సౌమ్య, మంజుల పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఆశా వర్కర్లు (ఫైల్)

ఆందోళన బాటలో ఆశాలు

- హక్కుల సాధనకు పోరాటం
- కనీస వేతనం రూ. 18 వేలు చెల్లించాలని డిమాండ్
- ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తున్నాయని ఆవేదన
- రేపు 'చలో హైదరాబాద్'కు పిలుపు

నస్పూర్, జూలై 28: పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో సేవలందించే ఆశా వర్కర్లు ఆందోళన చెందుతు న్నారు. వ్యాధులు వ్యాప్తి చెందుతున్న ప్రాంతాల్లో పర్యటించి సమాచా రం వైద్యులకు చేరవేయడం, 0-5 ఏళ్ల వయస్సు గల పిల్లల జాబితను రూపొందించడం, గర్భిణులకు, వ్యాధుల బారిన పడిన వారి సేవలం దించడంలో ఆశా వర్కర్లది కీలక పాత్ర. జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు-17, అర్బన్ హెల్త్ సెంటర్లు-4, బస్తీ దవాఖానాలు-3, ఉపకేంద్రాలు-146, నిరంతరం పని చేసే ఆరోగ్య కేంద్రాలు-9 ఉన్నాయి. జిల్లాలోని ఆస్పత్రులు పరిధిలో దాదాపు 660 మంది ఆశా వర్కర్లు పని చేస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు సేవలందించినప్పటికీ తమకు కనీస వేతనం అమలు చేయడంలేదని ఆశా వర్కర్లు వాపోతున్నారు. పని భారం పెరిగినా అరకొర వేతనం మాత్రమే వస్తుందని ఆవేదన చెందుతున్నారు. హక్కుల సాధన కోసం ఇటీవల ఎమ్మెల్యేల ఇళ్ల ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రస్తుతం కొనసాగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో తమ సమస్యపై చర్చించి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని తాము ఆందోళనలకు పూనుకున్నామని వారు వెల్లడించారు. ఆందోళనల్లో భాగంగా 30వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమానికి రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందని తెలిపారు.

సెలవు లేకుండా..

ఆరోగ్య కేంద్రాల పరిధిలో పని చేస్తున్న ఉదయం నుంచి రాత్రి వరకు సెలవు లేకుండా పని చేయాల్సి వస్తోంది. రోజు రోజుకు పని భారం పెరుగుతున్న కనీసం వేతనం పెరగడంలేదని ఆశా వర్కర్లు వాపోతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆందోళనలు, సమ్మెలు చేసినా కంటి తుడుపుగా ఒప్పందం చేసుకుని అమలు చేయడం మరి చారు. అనాటి ప్రభుత్వం పెండింగ్ పీఆర్సీ, ఏరియర్స్ కరోనా రిస్క్ అలవెన్స్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినా పట్టించుకోలేదు. అనంతరం జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వచ్చిన తర్వాత గత ఫిబ్రవరిలో ఆరోగ్య శాఖ కమిషనర్ ఆధ్వర్యంలో చర్చలు జరిపి రూ. 50 లక్షల ఇన్సూరెన్స్, రిజిస్టర్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని చెప్పి హామీ ఇచ్చినా నేటికి అమలుకు నోచుకోలేదని ఆశా వర్కర్లు వాపోతున్నారు. ఫిబ్రవరి లో ఆరోగ్య శాఖ కమిషనర్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రతి నెలా కనీస వేతనం రూ. 18వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.

హామీలు అమలు చేయాలి..

నర్మద, ఆశా వర్కర్



కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా అన్ని హామీలను అమలు చేయాలి. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పారితోషి కాలను పెంచాలి. ఆశాలకు నష్టం కలిగించే పరీక్షలను ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలి. బీసీజీ సర్వే, వ్యాక్సినేషన్ పనికి తగ్గ పారితోషికం ఇవ్వాలి.

రూ. 50లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలి..

కవిత, ఆశా వర్కర్



ప్రతీ ఆశా కార్యకర్తకు రూ 50 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించా లి. ఇందుకు సంబంధించిన జీవోను జారీ చేయాలి. రిటైర్మెంట్ బెనిఫిట్ రూ. 5 లక్షలు చెల్లించాలి. పారితోషికంలో సగం పెన్షన్ చెల్లించాలి. పెండింగ్‌లో ఉన్న రిజిస్టర్లను తొందరగా ప్రింట్ చేసి అందజేయాలి.

పదోన్నతులు కల్పించాలి..

యశోద, ఆశా వర్కర్



ఆశా వర్కర్లకు వేతనంతో కూడిన ఆరు నెలల మెడికల్ సెలవులు ఇవ్వాలి. ఆశాలకు ఏఎన్ఎం, జీఎన్ఎం ప్రమోషన్ల సౌకర్యం కల్పిం చాలి. 2021 జూలై నుంచి డిసెంబరు వరకు ఆరు నెలల పీఆర్సీ ఏరియర్స్ వెంటనే చెల్లించాలి. అధికారుల వేధింపులను నియంత్రించాలి.

హక్కుల సాధనకు పోరాటం..

రంజిత్‌కుమార్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి



ఆశా వర్కర్ల హక్కుల సాధన కోసం తాము అండగా ఉండి పోరాటం చేస్తాం. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి. ప్రస్తుతం నిర్వహించే అసెంబ్లీ సమావేశాల్లో ఆశా వర్కర్లకు బడ్జెట్ కేటాయించాలి. పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి.

ఘనంగా గాంధారి మైసమ్మ బోనాలు

- మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి



బోనం ఎత్తుకుని ఆలయానికి వెళ్తున్న ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి

మందమర్రిరూరల్, జూలై 28: మందమర్రి మండలంలోని బొక్కలగుట్ట గాంధారి మైసమ్మ బోనాల జాతర ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ జాతరకు ముఖ్య అతిథిగా చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి బోనమెత్తుకుని ఆలయానికి వచ్చి మైసమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మాజీ జడ్పీ ఛైర్మన్ నల్లాల భాగ్యలక్ష్మీ, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలుతో కలిసి బోనాలు సమర్పించారు. వివేక్‌వెంకట స్వామి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిచిన మొదటిసారి మైసమ్మ తల్లికి బోనం సమర్పించడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని మైసమ్మ తల్లిని కోరుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తుందన్నారు. ఇప్పటికే ఆర్టీసీ ఉచిత ప్రయాణం, గృహజ్యోతి పథకం వంటి హామలు అమలు చేశామని చెప్పారు. త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు. ఇటీవల మేడిగడ్డ కాళేశ్వరం పర్యటనకు వచ్చిన కేటీఆర్ చేసిం దేమి లేదని , కాళేశ్వరం పేరుతో వేల కోట్లు దోచుకున్నారని మండిపడ్డారు. చెన్నూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుంచుతానని చెప్పారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సహకారంతో నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధిలో ముంచుతానన్నారు. బొక్కలగుట్టలోని గాంధారి వనా న్ని రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో మం చిర్యాల డీసీపీ భాస్కర్‌రావు, ఏసీపీ రవికుమార్, సీఐ శశిధర్‌రెడ్డి, మం దమర్రి, రామకృష్ణాపూర్ ఎస్ఐలు రాజశేఖర్, రాజశేఖర్, మందమర్రి తహసీ ల్దార్ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఆలయ పూజారీ రమణచారి, కాంగ్రెస్ నాయకులు సొత్కు సుదర్శన్, బండి సదానందం యాదవ్, మంద భాస్కర్, నీలయ్య, మాజీ మున్సిపల్ ఛైర్మన్ కళావతి, పార్వతి విజయ పాల్గొన్నారు.

కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో భాగస్వాములు కావాలి

- రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు శంకర్

శ్రీరాంపూర్, జూలై 28: ప్రతి ఒక్కరూ కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో భాగస్వాములు కావాలని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేన శంకర్ కోరారు. సింగాపూర్-శ్రీరాంపూర్ శాఖ కమ్యూనిస్ట్ పార్టీ నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో ఆదివారం శ్రీరాంపూర్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. సీపీఐ పార్టీ ఆవిర్భవించి డిసెంబరుతో వందేళ్ల పూర్తవుతా యన్నారు. అనేక పోరాటాలు చేసి ప్రజా సమస్యలు పరిష్కరించిన ఘనత పార్టీకే దక్కుతుందన్నారు. పార్టీ నిర్మాణానికి సహకరించాలని కోరారు. అనంతరం సింగాపూర్-శ్రీ రాంపూర్ శాఖ 21 మంది కౌన్సిల్ సభ్యులు, 11 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. నూతన కార్యదర్శిగా పూజారి రామన్న, సహాయ కార్యదర్శిగా కొత్తపల్లి మహేష్, కోశాధికారిగా కూన సాయి కిరణ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, నాయకులు జోగుల మల్లయ్య, మేకల దాసు, కారుకూరి నగేష్, కొట్టె కిషన్ రావు, బొద్దు లచ్చన్న, లింగమూర్తి, నూకల రాజయ్య, సదానందం, వంశీ పాల్గొన్నారు.

మరమ్మతులు చేపట్టాలి

మందమర్రిటౌన్, జూలై 28: పట్టణంలోని సింగరేణి పాఠశాల మైదానానికి మరమ్మతులు చేయాలని వాకర్ అసోసియేషన్ నాయకులు ఆదివారం జీఎం మనోహర్‌కు వినతి పత్రం అందించారు. రాజశేఖర్, గురు ప్రసాద్ మాట్లాడుతూ వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో మైదానం బురదమయంగా మారిందన్నారు. వాకింగ్ ట్రాక్, మైదానం ఇప్పట్లో యథస్థితికి వచ్చే అవకాశాలు లేవన్నారు. ఓసీపీల్లోని మట్టిని తీసుకువచ్చి మరమ్మతులు చేయిస్తే బాగుంటుందన్నారు. వాకింగ్ చేయడానికి మైదానానికి పెద్ద సంఖ్యలో వస్తుంటారని దీన్ని దృష్టిలో ఉంచుకుని మరమ్మతులు చేయించాలని కోరారు.

ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపితే అక్రమ కేసులా

- బీజేపీ మండల అధ్యక్షుడు రాజయ్య

దండేపల్లి, జూలై 28: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే బీజేపీ నాయకులపై ఆక్రమ కేసులు పెడుతారా అని, పార్టీ మండల అధ్యక్షుడు గోపతి రాజయ్య అన్నారు.ఆదివారం దండేపల్లిలో పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి వస్తే ఆసరా పింఛన్లను 4వేలకు పెంచుతామని చెప్పి 8నెలలైనా పట్టింపు లేదన్నారు. ఇప్పటికైనా ఆరు గ్యారంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, మండల ఇన్‌చార్జీ ప్రభాకర్, వెంకటేష్, మాజీ ఎంపీపీ గురువయ్య రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, నాయకులు కిషన్, మల్లేష్, శ్రీని వాస్, నర్సింగ్, రవీందర్, రాకేష్, నరేష్, అశోక్, వెంకటేష్, నరేష్, రమేశ్, సుధీర్, కిషన్, సదాఆకర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళ మృతదేహం లభ్యం

మంచిర్యాల అర్బన్, జూలై 28: పట్టణంలోని పాత మంచిర్యాలకు చెందిన ధరణి పద్మ (45) అనే మహిళ మృతదేహం ఆదివారం గోదావరి నదిలో లభించందని పట్టణ ఎస్సై ప్రశాంత్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పద్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతోంది. ఈ నెల 25న తెల్లవారుజామున ఇంటి నుంచి వెళ్లిపోయింది. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా శుక్రవారం సాయంత్రం గోదావరి నదిలో ఓ మృతదేహం కొట్టుకువచ్చిందని జాలర్లు పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి వెళ్లి మృతదేహాన్ని బయటకు తీయించే ప్రయత్నం చేసినా చీకటి పడడంతో సాధ్యం కాలేదు. ఆదివారం ఉదయం జాలర్ల సహాయంతో గాలించగా మధ్యాహ్నం సీతారాంపల్లి పంప్‌హౌస్ సమీపంలో లభ్యమైందని ఎస్సై తెలిపారు. మృతదేహం ధరణి పద్మదేనని ఆమె కుటుంబ సభ్యులు గుర్తించడంతో పోస్టుమార్టం అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించారు.

సెల్‌ఫోన్ చోరీ

మందమర్రిటౌన్, జూలై 28: పట్టణంలోని బాలాజీ స్వీట్ హౌస్‌లో ఆదివారం స్వీట్‌హౌజ్ నిర్వహకుడు అర్స వెల్లి బాలాజీ సెల్‌ఫోన్‌ను దుకాణాంలోకి వచ్చిన వ్యక్తి చోరీ చేశారు. ముందుగా స్వీట్ హౌజ్ యాజమానితో అతడు మాట్లాడాడు. బాలాజీ బయటకు వెళ్లగానే కౌంటర్‌పై ఉన్న సెల్‌ఫోన్‌ను ఎత్తుకెళ్లాడు. బాలాజీ వచ్చిచూడగా సెల్‌ఫోన్ లేకపోవడంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. షాపులో ఉన్న సీసీ కెమెరాను చూడగా తనతో మాట్లాడిన వ్యక్తి ఫోన్ దొంగలించినట్లు గుర్తించి ఫొటోలను పోలీసులకు అందజేశాడు.

నష్టపరిహారం ఇప్పించాలి

- ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామికి భూ నిర్వాసితుల వినతి

జైపూర్, జూలై 28: మండలంలోని రామారావుపేట గ్రామపంచాయతీ పరిధిలోని గుత్తేదారుపల్లి వాసులు నష్టపరిహారం ఇప్పించాలని ఆదివారం ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాసితులు మాట్లాడుతూ సింగాపూర్ భూనిర్వాసితుల కుటుంబానికి ఒక గుంట భూమిచొప్పున ఇచ్చారని చెప్పారు. అలాగే తమకు కూడా కుటుంబానికి గుంట భూమి చొప్పున ఇప్పించాలని, ఖాళీ చేయడానికి సిద్ధగా ఉన్నామని వివరించారు. లేకపోతే సింగరేణి క్వార్టర్‌లు కుటుంబానికి ఒకటి చొప్పున పర్మినెంటుగా తమపేర్లపై అధికారికంగా ఇస్తే గ్రామం పూర్తిగా ఖాళీ చేస్తామని తెలిపారు.గుత్తేదారుపల్లిలో నివాసం ఉంటున్న 26 కుటుంబాలకు రావాల్సిన నష్టపరిహారం రాక దుమ్ము,దూళితో ఇబ్బందులు పడుతూ అక్కడే ఉంటున్నామని, సుమారు 130 కుటుంబాలు ఖాళీ చేసి వెళ్లాయని అన్నారు. ఉన్న వారికి చిన్న చిన్న కారణాలు చూపి రెవెన్యూ అధికారులు నష్టపరిహారం జాబితాలో చేర్చలేదని తెలిపారు. సింగేణి అధికారులతో మాట్లాడి న్యాయం చేయాలన్నారు. స్పందించిన ఎమ్మెల్యే కలెక్టర్ కుమార్ దీపక్‌తో ఫోన్‌లో మాట్లాడారు. కలెక్టర్ ఉదయం 10 గంటలకు సమయం ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో నామాల తిరుపతి, మూదం రమేశ్, భూనిర్వాసితులు కోటి లింగయ్య, లక్ష్మీ, ముడిమడుగుల రాజేందర్, గోనె శంకర్, జుమ్మిడి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జెండాలు ఎగురవేయాలి

దండేపల్లి,జూలై 28: వచ్చే నెల 9న నిర్వహించే ఆది వాసీ దినోత్సవం సందర్భంగా గిరిజన గూడల్లో జెండాలు ఎగురవేయాలని గోండ్వాన రాయిసెంటర్ మండల అధ్యక్షుడు పెంద్రం శ్రీనివాస్, పద్మల్ పూరీకాకో ఆలయ కమిటి ఛైర్మన్ కుడిమేత సోము, తుడుం దెబ్బ మండల అధ్యక్షులు కనక జంగు లుపునిచ్చారు. దండేపల్లిలో ఆదివారం గిరిజన సంఘాల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామ పటేల్ ఆధ్వర్యంలో 9న ఉదయం 7గంటలకు ఆకుపచ్చ జెండాలను ఎగురవేయాలని కోరారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆదివాసీలు పాల్గొని విజయంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయక్‌పోడ్ సంఘం నాయకుడు సేదం బాపు, ఆదివాసీ సంఘాల నాయకులు రాజేశ్వరి, ఎల్లయ్య, జలపతిరావు, రమేష్, సంతోష్, రాజు, భీంరావు, శంకర్, అచ్చుత్రావు, హనుమంత్ పటేల్, భగవంత్‌రావు దాము తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్ల సాధనకు ఐదు రోజులు పనులు నిలిపివేత



మాట్లాడుతున్న ప్లంబర్ అసోసియేషన్ నాయకులు

నస్పూర్, జూలై 28: భవన నిర్మాణ రంగ ప్లంబర్ కార్మికుల డిమాండ్ల సాధనకు సోమవారం నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు ఐదు రోజుల పాటు పనులు నిలిపివేస్తున్నామని మంచిర్యాల ప్లంబర్ అసోసియేషన్ అధ్యక్షుడు పొట్టల మల్లేష్ అన్నారు. నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే నెల మంచిర్యాలలో నిర్వహించే మహాసభలో పాల్గొన్నాని కోరారు. ప్లంబర్ అసోసియేషన్‌లో ప్రతీ కార్మికుడు సభ్యత్వం కలిగి ఉండాలన్నారు. సభ్యత్వం లేని వారు పనులు చేయరాదన్నారు. బుక్ రేట్ ప్రకారం ప్లంబర్‌కు పని కల్పించాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారు ప్లంబర్‌గా పని చేయరాదన్నారు. అనంతరం బంద్ పోస్టర్లను ఆవిష్కరించారు. నూతన భవన నిర్మాణాల యాజమానులు బంద్‌కు సహకరించాలని కోరారు. సమావేశంలో అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి అట్ల అంజనేయులు, నాయకులు తోకల అంజయ్య, నూతి వెంకటేశ్వరచారి, మాజిద్, శేర్ల కనకరాజు, నిమ్మల శ్రీనివాస్, జునుగురి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గోరింటాకు వేడుకలు

మందమర్రిరూరల్, జూలై 28: ఆషాడమాసాన్ని పురస్కరించుకుని వాసవీ వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు చేతులకు గోరింటాకు పెట్టుకుని అలరించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు గడ్డం సరిత , సభ్యులు కవిత, శైలజ, పద్మ, రవళి, ఉమ, స్వరూప , లహరిక, లత పాల్గొన్నారు.

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం రోజు సెలవు ప్రకటించాలి



మంత్రి సీతక్కకు జ్ఞాపికను అందజేస్తున్న నాయకులు

జైపూర్, జూలై 28: ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహించే ఆగస్టు 9న సెలవుప్రకటించాలని తెలంగాణ ఆదివాసీ నాయకపోడ్ హక్కుల పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు గంజి రాజన్న, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండం పోశన్న హైద్రాబాద్‌లో ఆదివారం మంత్రి సీతక్కకు వినతి పత్రం ఇచ్చారు. రాష్ట్రంలో 6 లక్షల మంది ఆదివాసీ నాయకపోడ్‌లు ఉన్నారని, వీరికి విద్య, ఉద్యోగ, రాజకీయంగా వెనకబడి ఉన్నారని, ఆదివాసీ నాయకపోడ్‌ల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. మంచిర్యాల జిల్లాకు గాంధారిఖిలా పేరును పెట్టాలని, శాసనసభ పునర్విభజనలో మందమర్రి పేరును శాసనసభ నియోజకవర్గంగా ఏర్పాటు చేసి ఎస్టీలకు రిజర్వేషన్ కల్పించాలని కోరారు. గాంధారి ఖిలాలో సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా నాయకపోడు మ్యూజియాన్ని ఏర్పాటు చేయాలని, మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఆదివాసీ ఆడిటోరియంను ఏర్పాటు చేయాలని కోరారు. ములుగు జిల్లాలోని గట్టమ్మ క్షేత్రాన్ని వందకోట్లతో అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. గిరిజనులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో గిరిజన గురుకుల పాఠశాలల, కళాశాలలు ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం మంత్రికి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గట్టు సత్యం, రాజయ్య పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి పాటు పడాలి

మందమర్రిటౌన్, జూలై 28: పార్టీ బలోపేతానికి నాయకులు కృషి చేయాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండి యా (ఏ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ పిండి రమేశ్ అన్నారు. పట్టణంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మందమర్రి మున్సిపాలిటీలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. అనంతరం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కమిటీ ఇన్‌చార్జీగా పులిపాక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గరిగె వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా ధర్మపురి శ్రీనివాస్, లక్కా కుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శిగా యాకూబ్‌లను నియమించారు. కార్యక్రమంలో తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

బురదరోడ్డుతో వాహనదారుల అవస్థలు



బురదమయంగా మారిన కాలనీరోడ్డు

మందమర్రిటౌన్, జూలై 28: పట్టణంలోని లక్ష్మీభవానీ కాలనీకి వెళ్లే రోడ్డు పూర్తిగా బురదమయం కావడంతో వాహనాలురాక పోకలకు ఇబ్బందులు పడుతున్నారు. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రధాన రోడ్డుపై నీరు నిలిచిపోయి నడవడానికి వీలు లేకుండా మారింది. వరద నీరు నివాసాల్లోకి చేర డంతో దోమలు వృద్ధి చెంది రోగాల బారిన పడే అవకాశం ఉందని కాలనీవాసులు చెబుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

చెక్ అందజేసిన ఎమ్మెల్యే

కాగజ్‌నగర్, జూలై 28: సీఎం సహాయనిధి కింద మంజూరైన చెక్‌ను ఎమ్మెల్యే డాక్టర్ హరీష్‌బాబు ఆదివారం బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నుంచి విడుదలైన ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'సివిల్, పోలీసు అధికారాలను పీవోకు అప్పగించాలి'

జైనూర్, జూలై 28: గిరిజనప్రాంతంలో సివిల్, పోలీసు అధికారాలను ఐటీడీఏ పీవోకు అప్పగించాలని ఆదివాసీసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు కనక యాదవ్‌రావ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఏజెన్సీపరిధిలో సివిల్‌కేసులను ఐటీడీఏపీవోకు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. అప్పటికేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన ప్రాంత భుములు అన్యక్రాంతం కాకుండా పూర్తి అధికారులు ఐటీడీఏ పీవోకు అప్పగించిందన్నారు. కార్యక్రమంలో గిరిజననాయకులు మేస్రాం అంబాజీ, ఆత్రం శేషనారాయణ, కుంర దుందేరావ్ పాల్గొన్నారు.

పేదలకు చెక్కులు పంపిణీ

జైనూర్, జూలై 28: మండలంలోని చితకర్ర, జైనూరు తదితర గ్రామాల్లో నలుగరికి ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆదివాంరం సీఎం సహాయ నిధి లక్ష్మీచెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఇంతీయాజ్‌లాల, ఖదీర్ సేట్ తదితరులు పాల్గొన్నారు.

కూలిన ఇంటి గోడ

దహెగాం, జూలై 28: మండలకేంద్రంలోని గౌత్రె తారాబాయి ఇంటి గోడ ఆదివారం కూలిపోయింది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు గోడ తడిసి కూలిపోయింది. ఈ ప్రమాదంలో ఎవరికి గాయాలు కాలేదు.

పశువైద్యంపై పట్టింపేది..?

- శిథిలావస్థలో రెబ్బెన పశువైద్యశాల
- ఒక్కరే వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్
- ఇబ్బంది పడుతున్న పశుపోషకులు



రెబ్బెనలోని పశువైద్య శాల

రెబ్బెన, జూలై 28: మండల కేంద్రంలోని పశువైద్యశాల భవనం నిజాం కాలంలో నిర్మించినప్పటిది. ప్రస్తుతం ఈ భవనం ఎప్పుడు కూలు తుందో తెలియని పరిస్థితి నెలకొంది. చిన్నపాటి వర్షానికే భవనం పైకప్పు పెచ్చులూడుతోంది. ఇందులో పనిచేసేసిబ్బంది భయం భయంతోనే విధులునిర్వహిస్తున్నారు. భవనం ఎప్పుడు కూలుతుందోనని సిబ్బంది, ప్రజలు భయాందోళన చెందుతున్నారు. పైకప్పు పెచ్చులూడుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. కొత్తభవనం కోసం ప్రతిపాదనలు పంపించినా నిధులు మంజూరు కావటంలేదు. కనీసం అందుబాటులో ఖాళీగా ఉన్న వేరే శాఖకు చెందిన భవనాన్ని తాత్కాలికంగా పశువైద్యశాలకు కేటాయించటం చేయలేదు. ఆసుపత్రికి వచ్చే పశువుల యాజమానులు శిథిలావస్థకు చేరిన భవనంతో అనేక ఇబ్బందులుపడుతున్నారు. ఈ పశువైద్యశాలలో ఇద్దరు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌లు ఉండాల్సి ఉండగా ఒక్కరు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. దీంతో పశువులకు పూర్తిస్థాయిలో వైద్యసేవలు అందటం లేదు. మండలంలో 24గ్రామ పంచాయతీలుండగా వాటిపరిధిలోని పశువులకు సకాలంలో వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వం మండల కేంద్రంలో, నంబాలలో పశువైద్యశాలను, నవేగాంలో గ్రామీణ పశువైద్య శాలను ఏర్పాటు చేసింది. వాటి పరిధిలోని ఆవులు 12,270, గేదెలు 3386, గొర్రెలు 9745, మేకలు 11,046, కోళ్లు 12,6120 ఉన్నాయి. అయితే రెబ్బెన, నంబాల పశువైద్యుల్లో ఒక్కో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ఉండగాల్సి ఉండగా, నంబాలలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టు కొన్నేళ్లుగా ఖాళీగా ఉంది. దానికి తోడు నవేగాం గ్రామీణ పశువైద్యశాలలో ఎల్‌ఎస్‌ఎ(లైవ్ స్టాక్‌అసిస్టెంట్) ఖాళీగా ఉంది. దీంతో మూడు పశువైద్యశాలల భారమంతా రెబ్బెన వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌పై పడుతోంది. ఒకవైపు భవనం సక్రమంగా లేక పోవడం, మరోవైపు నిత్యం పశువులకు చికిత్స చేయటం కష్టతరంగా మారింది.

- ఇరుకు గదులతో ఇబ్బంది..

మండల కేంద్రంలోని పశువైద్యశాలభవనంలో రెండు గదులు మాత్రమే ఉడంటంతో సిబ్బంది ఇరుకు గదులతో ఇబ్బంది పడుతున్నారు. ఒక గదిని సిబ్బంది కోసం, ఇతర సామగ్రి కోసం వినియోగిస్తుండగా, మరో గదిని మందుల కోసం ఉపయోగిస్తున్నారు. రూ.18.5 లక్షలో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించగా కరోనా కారణంగా నిధుల కొరతతో భవనం మంజూరు మోక్షం లభించలేదు. మండల కేంద్రంలో ఖాళీగా ఉన్న వేరే ప్రభుత్వ భవనాన్ని పశువైద్యశాల కోసం తాత్కాలికంగా కేటాయిస్తే సమస్యను కొంత మేర నివారించవచ్చని పశుపోషకులు పేర్కొంటున్నారు.

భయం భయంగా ఉంది..

- డాక్టర్ సాగర్, పశువైద్యాధికారి, రెబ్బెన



పశువైద్యశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవటంతో ఎప్పుడు కూలిపోతోందో తెలియని పరిస్థితి ఉంది. వర్షం వస్తే భయం భయంగానే విధులు నిర్వహిస్తున్నాం. కొత్త భవనం కోసం ప్రతిపాదనలు పంపించినా ఇంత వరకు ఎలాంటి పురోగతి లేదు. తప్పని పరిస్థితి పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తున్నాం.

మైసమ్మ ఆలయంలో పూజలు చేసిన ఎమ్మెల్యే



మైసమ్మ తల్లి ఆలయం వద్ద బోనాల సంబరాల్లో ఎమ్మెల్యే వినోద్‌వెంకటస్వామి

బెల్లంపల్లి, జూలై 28: తెలంగాణ బోనాల సంబరాల్లో భాగంగా హైదరాబాద్‌లోని కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్‌వెంకటస్వామి మైసమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పాతబస్తీలో లాల్ దర్వాజా అలియాబాద్‌లోన మేకల బండలో నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు.

రఘునాథ్‌ను విమర్శించే హక్కు లేదు

- బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు

బెల్లంపల్లి, జూలై 28 : బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లిని విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. పట్టణంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంచిర్యాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అదే పనిగా సమావేశాలు పెట్టి రఘునాథ్‌పై విమర్శలు చేయడం సరైంది కాదన్నారు. జిల్లాలో ముగ్గురు అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ రాష్ట్ర బడ్జెట్‌లో జిల్లాకు మేలు చేసిందేమి లేదన్నారు. వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు, నిరుద్యోగులకు, విద్యార్థులకు చేయూతనందిస్తున్నారన్నారు. రఘునాథ్‌కు ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని చెప్పారు. నియోజకవర్గానికి స్థానిక ఎమ్మెల్యే చేసిందేమి లేదన్నారు. రఘునాథ్‌పై విమర్శలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు పాల్గొన్నారు.

శ్రీనివాస్‌నాయక్‌కు స్వర్ణనంది పురస్కారం

జన్నారం, జూలై 28: బంజారా యువజన సేవా సంఘ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బదావత్ శ్రీనివాస్ నాయక్ ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన త్యాగరాయ గానసభలో మెగా ఎంటర్‌ప్రైజెస్ స్వర్ణనంది సేవా రత్న పురస్కారాన్ని అందుకున్నారు. ఎమ్మెల్సీ పురాణం సతీష్, సిని ప్రముఖులు జెమిని సురేష్, రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పురుషోత్తం, శిరిషరెడ్డి చేతుల మీదుగా ఆయన పురస్కారాన్ని అందుకున్నారు.

మాలమహానాడు జిల్లా యూత్ అధ్యక్షుడిగా సుమన్



నియామకపత్రం అందజేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు సుధీర్

కాసిపేట, జూలై 28: మాలమహానాడు మంచిర్యాల జిల్లా యూత్ అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన పిట్టల సుమన్ ఏకగ్రీవంగా నియమితులయ్యారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుధీర్ సుమన్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుధీర్ మాట్లాడుతూ మాలల సమస్యల పరిష్కారం పోరాటాలు చేస్తామన్నారు. కొందరు ఎస్సీ వర్గీకరణ పేరుతో ఉపకులాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఇలాంటివి మానుకోవాలని సూచించారు. ఎస్సీ వర్గీకరణ అడ్డుకునేందుకు పోరాటాలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మాసు సుధాకర్, మేడ రాంచందర్, నర్సయ్య, బన్న శ్రీనివాస్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న ఆలయ పూజారులు

మందమర్రిటౌన్, జూలై 28: పట్టణంలోని రాష్ట్రీయ రహదారి బురదగూడెం సమీపంలోని అష్టలక్ష్మీ అమ్మవారి ఆలయంలో ఆదివారం ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి ప్రత్యేక పూజలు చేశారు. కుటుంబీకుల పేరిట అర్చనలు చేయించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బోనాల జాతరకు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేసింద న్నారు. తన నియోజకవర్గంలోని బొక్కలగుట్ట మైసమ్మ ఆలయం, అష్టలక్ష్మీ ఆలయాల్లో బోనాల జాతర ఘనంగా నిర్వహించామన్నారు. అనంతరం అష్టలక్ష్మీ ఆలయంలో బోనాల జాతరను ప్రారంభించారు. అంతకు ముందు ఆలయ అర్చకులు సతీష్, అర్చకులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో చెన్నూరు మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, మాజీ జెడ్పీ చైర్మన్ నల్లాల భాగ్యలక్ష్మీ, నాయకులు సొత్కు సుదర్శన్, బండి సదానందం యాదవ్, మంద భాస్కర్, ఉపేందర్‌గౌడ్, తిరుమలరెడ్డి, కిరణ్, పాల్గొన్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలతో తరలి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. మంద మర్రి సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్‌ఐ రాజశేఖర్‌ల ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

- ప్రభుత్వంపై బీఆర్‌ఎస్ తప్పుడు ప్రచారం

ప్రజల సంక్షేమం, రాష్ట్ర ప్రగతే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుంటే ప్రతిపక్ష పార్టీ బీఆర్‌ఎస్ తప్పుడు ప్రచారం చేస్తుందని ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి అన్నారు. మందమర్రిలో ఆదివారం ఆయన మాట్లాడుతూ ఇటీవల కాళేశ్వరం ప్రాజెక్టును బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు సందర్శించి ఫొటోలు దిగారని, దీని వల్ల ప్రజలకు ఏం ఉపయోగమని తెలిపారు. బీఆర్‌ఎస్ అనాలోచిత నిర్ణయం వద్ద ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌తో చెన్నూరు నియోజకవర్గంలోని పంట పొలాలు మునిగిపోతున్నాయని, దీనికి జవాబు చెప్పాలన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద నిర్మించాల్సిన ప్రాజెక్టును వదిలిపెట్టి కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టి లక్షల కోట్లు బీఆర్‌ఎస్ దండుకుందన్నారు. రాష్ట్రంలో లోటు బడ్జెట్ ఉన్నా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలతో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు.

- కాళేశ్వరంపై కేటీఆర్ అవగాహన లేదు

ఏసీసీ: కాళేశ్వరం ప్రాజెక్టుపై కేటీఆర్‌కు కనీస అవగాహన లేదని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేకానంద అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేటీఆర్ ప్రచారం కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు వచ్చాడన్నారు. మేడిగడ్డ నుంచి పంపుల ద్వారా నీటిని ఎత్తిపోయాలని అంటున్న కేటీఆర్‌కు నీటిని ఎత్తిపోస్తే ఆ నీరు ఎక్కడకు పోతుంతో తెలియదన్నారు. మేడిగడ్డ బ్యారేజీ నుంచి నీరు లిఫ్ట్ చేస్తే ఎల్లంపల్లి ప్రాజెక్టుకు చేరుతుందన్నారు.ఎల్లంపల్లి పూర్తిస్థాయి సామర్థ్యం 20 టీఎంసీలు అని ప్రస్తుతం అందులో 17.5 టీఎంసీల నీరు ఉందన్నారు. ప్రతి రోజు ఎల్లంపల్లికి పై నుంచి 1 టీఎంసీ నీరు వస్తుందన్నారు. గతంలో బీఆర్‌ఎస్‌ప్రభుత్వం ఉన్నప్పుడు మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి 40 టీఎంసీల నీటిని ఎత్తిపోశారని పై నుంచి ఎల్లంపల్లికి వరద రావడంతో ఎత్తిపోసిన నీటిని మళ్లీ కిందకు వదలాల్సి వచ్చిందన్నారు. నీటిని ఎత్తి పోయడానికి కరెంటు బిల్లు రూ. 2 వేల కోట్లు అయ్యాయన్నారు. కేసీఆర్ తొమ్మిదిన్నరేండ్ల పాలనలో అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాలా తీయించారన్నారు. రాష్ట్రం నుంచి పన్నుల రూపంలో తీసుకున్న నిధులను కేంద్రం బీజేపీ పాలిత రాష్ట్రాలకు మళ్లిస్తుందని విమర్శించారు. సమావేశంలో నాయకులు చేకుర్తి సత్యనారాయణరెడ్డి, బండి సదానందం తదితరులు పాల్గొన్నారు.

గల్ఫ్ కార్మికుల రైతు బీమా దరఖాస్తులు కుటుంబీకుల ద్వారా స్వీకరించాలి

జన్నారం, జూలై 28: మండలంలో కొత్తగా పట్టాదారు పుస్తకాలు పొందిన కొందరు రైతులు గల్ఫ్ దేశాలకు వెళ్లారని, వారు రైతు బీమా చేసుకోవడానికి గల్ఫ్ నుంచి రావడం ఖర్చుతో కూడికున్నందున కుటుంబీకుల ద్వారా దరఖాస్తులు స్వీకరించాలని టీజీడబ్ల్యూడబ్ల్యూసీ మండల ప్రెసిడెంట్ పాలాజీ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ దుమ్మల ఎల్లయ్య ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. రైతు బీమా దరఖాస్తు గడువు తక్కువగా ఉన్నందున గల్ఫ్ నుంచి రావడానికి ఒక కార్మికుడికి రూ. 60 వేల వరకు ఖర్చవుతుందని తెలిపారు. ప్రభుత్వం దీనిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పోస్టర్ల ఆవిష్కరణ

కాసిపేట, జూలై 28: హైద్రాబాద్‌లో ఆగస్టు 9న నిర్వహించే సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభల పోస్టర్లను సోమగూడెంలో ఆదివారం సేన జిల్లా అధ్యక్షుడు గుగులోత్ మల్లేష్ నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారాలకు మంత్రి పదవీ ఇవ్వాలని, నామినేటెడ్ పదవుల్లో బంజారాలకు పది శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని కోరారు. రాష్ట్ర మహాసభలకు జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గజా నంద్‌నాయక్, అజ్మీర తిరుపతి, సరోజబాయి తదితరులు పాల్గొన్నారు.

పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

- బీజేపీ మండల అధ్యక్షుడు ఏట మధుకర్

వేమనపల్లి, జూలై 28: ప్రాణహిత నది బ్యాక్ వాటర్‌తో పంటలు నష్టపోయని రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని బీజేపీ మండల అధ్యక్షుడు ఏట మధుకర్ డిమాండ్ చేశారు. ఆదివారం వేమనపల్లిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పది రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో ప్రాణహిత నది ఉప్పొంగి ప్రవహించి బ్యాక్ వాటర్‌తో మండలంలోని కల్లెంపల్లి, సుంపుటం, జాజులపేట , వేమనపల్లి , కేతనపల్లి, రాచర్ల గ్రామాల శివార్లలో వేల ఎకరాల్లో పత్తి పంటలను నష్టపోయారని తెలిపారు. పంటలు నీటమునిగిన వ్యవసాయాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అసలు మండలంలో వ్యవసాయ శాఖ అధికారులు ఉన్నట్టా లేనట్టా తెలియడం లేదని విమర్శించారు. కనీసం అధికార పార్టీ ఎమ్మెల్యే కూడా మండలం వైపు చూడకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. వెంటనే ప్రభుత్వం నీటిలో మునిగిన పంటల సర్వే చేసి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

ఆర్టీసీ బస్సు , బైక్ ఢీ .. ఇద్దరికి గాయాలు

జైపూర్, జూలై 28: మండలంలోని నర్వ బస్టాండ్ సమీపంలో ఆదివారం ఆర్టీసీ బస్సు బైక్ ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయాలతో బయటపడ్డాడు. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్టీపీపీలోని పవర్ మేక్ కంపెనీలో పర్యావరణ పరిరక్షణ విభాగంలో ఇన్‌చార్జీగా విధులు నిర్వహిస్తున్న రాజేష్ ఎస్టీపీపీ టౌన్‌షిప్‌లో నివాసం ఉంటున్నాడు. రాజేష్ అల్లుడు ఆకాష్ ఎస్టీపీపీకి వస్తుండగా అతడిని తీసుకురావడానికి బైక్‌పై మంచిర్యాలకు వెళ్లాడు. తిరిగి ఎస్టీపీపీ టౌన్‌షిప్‌కు వస్తుండగా చెన్నూరు నుంచి మంచిర్యాలకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు నర్వ బస్టాండ్ సమీపంలో రోడ్డు క్రాస్ చేసే సమయంలో బైక్‌ను ఢీకొట్టింది. బైక్‌పై నుంచి ఆకాష్, రాజేష్ ఇద్దరు రోడ్డుకు బయటి వైపు పడడంతో బైకు బస్సు కిందకు దూసుకుపోయింది. దీంతో ఇద్దరు గాయాలతో బయటపడ్డారు. గాయపడిన వారిని 108 లో మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

దళిత నాయకుడు ఆశాలుకు ఘన నివాళి

కాసిపేట, జూలై 28 : మండల కేంద్రంలో దళితుల ఆత్మగౌరవం, హక్కుల కోసం పోరాడిన దళిత సంఘం నాయకుడు బన్న ఆశాలు మొదటి వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం దళిత, బహుజన సంఘాల నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దుర్గం గోపాల్, దాగం మల్లేష్, సిలోజు మురళీ, రౌతు సత్తయ్య, లింగస్వామి, మల్లయ్య, శ్రీను, బాపు, భీమయ్య, రాంచందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

1న క్రికెట్ జిల్లా జట్ల ఎంపిక పోటీలు

బెల్లంపల్లి, జూలై 28: తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బెల్లంపల్లిలోని ఏఎంసీ గ్రౌండ్‌లో ఆగస్టు 1వ తేదీన మంచిర్యాల జిల్లా స్థాయి జట్ల క్రికెట్ ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పైడిమల్ల నర్సింగ్, కో ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, కోచ్ శేఖర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 8555878258, 7981098099లో సంప్రదించాలని సూచించారు.

యువకుడికి చేయూత

నెన్నెల, జూలై 28: నాటుసార మత్తులో కన్న తల్లిదండ్రులే కొడవలితో గాయపరిచిన కొడుకుకి గ్రామ యువకులు అండగా నిలిచారు. చికిత్స కోసం రూ. 30 వేలు ఆర్థిక సాయం చేసి ఉదారత చాటుకున్నారు. మండల కేంద్రంలోని పోచమ్మ వాడకు చెందిన అబ్బార్ల విజయ్-పద్మ గుడుంబాకు బానిసయ్యారు. మూడు రోజుల కిందట నిద్రిస్తున్న కొడుకు శేఖర్‌పై కొడవలితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. చాతిలో లోతైన గాయం కావడంతో శేఖర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఇరుగుపొరుగ వారు తోడుగా వెళ్లి మంచిర్యాల, వరంగల్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం చేయించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాదు తీసుకెళ్లాలని వైద్యులు సిఫారసు చేశారు. హైదరబాదు తరలించేందుకు రవాణా ఖర్చులకు సైతం డబ్బులు లేక పోవడంతో యువకులు ముందుకు రూ. 30 వేలు జమ చేసి ఆదివారం శేఖర్ నానమ్మకు అందజేశారు. కోవిడ్ వలంటీర్స్, సోపతి వెల్ఫేర్ సొసైటీ తరపున రూ. 3500లను ఉపాధ్యాయులు జలంపల్లి శ్రీనివాస్ ఇచ్చారు. కార్యక్రమంలో పల్ల మహేష్, అమర్, షేర్‌ఖాన్, జంబొట్టి ముఖేష్, మారక్క ఉన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

కాసిపేట, జూలై 28: ముత్యంపల్లి జిల్లా పరిషత్ పాఠశాల 2009-10లో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం పాఠశాలలో నిర్వహించారు. పాఠశాలలోని అనుభూతులను - జీవితంలోని అనుభవాలను పంచుకున్నారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారు తమ స్నేహితులను, విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను చూసేందుకు తరలివచ్చారు. ఇది 24 ఏళ్ల బంధమని, తమ స్నేహితులను కలవాలన్న సదుద్దేశంతో ఈ సమ్మేళనాన్ని నిర్వహించినట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా. ఆనాడు తమకు పాఠాలు బోధించిన గురువులను సన్మానించారు.

గిరిజన బిడ్డకు అరుదైన గౌరవం



అవార్డు అందుకుంటున్న జాదవ్ శ్రీకాంత్

లింగాపూర్, జూలై 28: మండలంలోని కొత్తపల్లిగ్రామానికి చెందిన జాదవ్ శ్రీకాంత్ ఆదివారం హైదరాబాద్ చిక్కడపల్లిలో జరిగిన శ్రీత్యాగ రాయగానసభలో ప్రముఖ ఫిల్మ్ డైరెక్టర్ శిరీషరెడ్డి, సినీ ప్రముఖులు జెమినీ సురేష్ తదితరుల చేతులమీదుగా మెఘా ఎంటర్‌ప్రైజెస్ స్వర్ణనంది సేవా రత్న అవార్డును అందుకున్నారు. అనంతరం ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌కు జిల్లావాసులతోపాటు లింగాపూర్ మండలవాసులు అభినందనలు తెలియజేశారు. శ్రీకాంత్ స్వచ్ఛంద సేవా సంస్థద్వారా మారుముల గిరిజన గ్రామాల ప్రజలకు సేవాలందిస్తున్నం దుకు ఆయనకు ఈ అవార్డును అందించారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

కౌటాల, జూలై 28: సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి ఆదివారం ఎమ్మెల్సీ దండె విఠల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రాణహిత ప్రాజెక్టును ప్రారంభిస్తున్నట్లు ప్రకటించడంతో కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ మండలకేంద్రంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు విశ్వనాథ్, హర్షద్, జయరాం, చరణ్‌దాస్, సోమయ్య, తిరుపతి, బాపు, కలీం, నారాయణ, మారుతి, తదితరులు పాల్గొన్నారు.

ప్రాణహిత వరదతో కుళ్లిపోయిన పంటలు



పెంచికలపేటలో కుళ్లిపోయిన మొక్కలు

పెంచికలపేట, జూలై 28: ఆరుగాలం కష్టాన్ని ప్రాణహిత తన కాలగర్భంలో కలిపేసుకుంది. మండల వ్యాప్తంగా కొన్నిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పెద్దవాగు, ప్రాణహిత ఉధృతంగా ప్రవహించడంతో వరద పోటెత్తి మండలంలోని నందిగామ, జిల్లేడ, మొర్లిగూడ తదితరగ్రామాల్లో వందలఎకరాల్లో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అధికారులు స్పందించి నష్టపరిహారం అందించేదిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

లారీ, బైక్ ఢీ: ఒకరికి గాయాలు

వాంకిడి, జూలై 28: మండలంలోని గోయగాం గ్రామసమీపంలో జాతీయ రహదారిపై ఆదివారం లారీ, బైక్ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. ద్విచక్రవాహనదారుడు రాంగ్ రూట్‌లో ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టాడు. కాగా గాయపడ్డ వ్యక్తి వివరాలు తెలియరాలేదు. ఈ విషయమై ఎస్సైని సంప్రదించగా రోడ్డు ప్రమాదానికి సంబంధించిన ఫిర్యాదు అందలేదన్నారు.

మొక్కలను నాటి సంరక్షించాలి



సిర్పూర్(టి)లో మొక్కలు నాటుతున్న అధికారులు



బెజ్జూరులో మొక్కలు నాటుతున్న రామ్మోహన్



వాంకిడిలో మొక్కలు నాటుతున్న తహసీల్దార్, ఎంపీడీవో

సిర్పూర్(టి), జూలై 28: మొక్కలు నాటి సంరక్షించాలని ఎస్సై దీకొండ రమేష్, ఎంపీడీవో సత్యానారాయణ అన్నారు. ఆదివారం ప్రభుత్వజూనియర్ కళాశాలలో వారుమొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్వో పూర్ణచందర్, ఏపీవో చంద్రయ్య, ఎఫ్ఏ రాజేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

చింతలమానేపల్లి: మండలంలో ఆదివారం వనమహోత్సవంలో భాగంగా ఎంపీడీవో ప్రసాద్ తదితరులు మొక్కలు నాటారు. ముసలమ్మ గుట్ట ప్రాంతం, శ్రీకృష్ణ ఆశ్రమంవద్ద వనమహోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో అటవీశాఖాధికారులు బానేస్, ఏపీవో గోవర్ధన్, ఈసీ అనిల్, కార్యదర్శి ఆసిఫ్ అలీ, ఇస్తారి, అటవీశాఖ అధికారులు మోహన్, ప్రసాద్, సూర్య నారాయణ, ప్రసాద్, రాజేష్, లచ్చన్న, నాయకులు నానయ్య, తదితరులు పాల్గొన్నారు.

బెజ్జూరు: వనమహోత్సవంలో భాగంగా నాటిన మొక్కలను సంరక్షించాలని హైదరాబాద్ దూలపల్లి ఫారెస్టు అకాడమీ కోర్సుఅసిస్టెంట్ డైరెక్టర్ రామ్మోహన్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ పాఠశాలలో వనమహోత్సవం సందర్భంగా మొక్కలునాటారు. కార్యక్రమంలో రేంజ్ అధికారి దయాకర్, శ్రావణ్, బీట్ అధికారి అనిత తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని డిప్యూటీ ఎఫ్ఆర్వో శ్రీధర్‌చారి అన్నారు. ఆదివారం గంగాపూర్‌లో వనమహోత్సవ కార్యక్రమంలో ఆయనమాట్లాడారు. మొక్కలు నాటడంతో రానున్న భావితరాల వారికి వాతావరణంలో సమతుల్యత ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకరమ్మ, సెక్షన్ అధికారి ఎం కొమ్మలు, రవీందర్, ఫారెస్టు బీట్ అధికారులు స్వాతి, శ్రీలత, ఏపీవో పంచాయతీ కార్యదర్శులు కస్తూర్బాగాంధీ విద్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వాంకిడి: నాటినమొక్కలను సంరక్షించుకోవాలని తహసీల్దార్ రియాజ్‌అలీ, ఎంపీడీవో నస్రుల్లా ఖాన్ పేర్కొన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పెంటు, ఎంపీవో అజీజుద్దీన్, ఏపీఎం మహేష్, ఏపీవో శ్రావణ్, కార్యదర్శి శివ, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

పెంచికలపేట:మొక్కల పరిరక్షణ ప్రజలందరి బాధ్యత అని ఎంపీడీవో ఆల్బర్ట్, ఎఫ్‌ర్వో సుధాకర్ అన్నారు. చెడ్వాయి పాఠశాలలో వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

కెరమెరి: నాటిన ప్రతిమొక్కను సంరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలని మాజీజడ్పీటీసీ ద్రుపతాబాయి అన్నారు. ఆదివారం మోడిగ్రామంలో వనమహోత్సవంలో భాగంగా మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో అంజద్‌పాషా, ఎఫ్ఆర్వో మజారోద్దీన్, ఏపీవో మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

తిర్యాణి: మొక్కలునాటి వాటిని సంరక్షించాలని మాజీ జడ్పీటీసీచంద్రశేఖర్, మాజీఎంపీపీ శ్రీదేవి, అటవీశాఖాధికారి శ్రీనివాస్‌లు అన్నారు. ఆదివారం ప్రభుత్వ కళాశాలలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో రాజయ్య, మధుకర్, అటవీ అధికారులు ప్రవీణ్, సంతోష్, మహేందర్, రాంసింగ్, సత్యానారాయణ, శ్రీనివాస్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

జైనూర్/ సిర్పూర్(యు): మొక్కలను కాపాడేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని ఫారెస్ట్ రేంజ్‌అధికారి జ్ఞానేశ్వర్ కోరారు. మండంలోని సిర్పూర్(యు), జైనూర్‌లలో ఆయన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా అధికారులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్, కెజీబీవీ ప్రిన్సిపాల్ ఎంపీవో ప్రభుదయ, ఉపాధి సిబ్బంది, అటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.



కెరమెరిలో మొక్కలు నాటుతున్న నాయకులు, అధికారులు



తిర్యాణి మొక్కలు నాటుతున్న అధికారులు, నాయకులు



రెబ్బెన వనమహోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, అధికారులు

బురదమయంగా మారిన రోడ్లు



బెజ్జూరులో బురద మయంగా మారిన రోడ్డు

బెజ్జూరు, జూలై 28: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో మండలంలోని గ్రామాల్లో అంతర్గతరోడ్లు బురద మయంగా మారాయి. దీంతో ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. కుశ్నపల్లి-సోమిని మట్టిరోడ్డు బురద మయంగా మారడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పం దించి రోడ్లనిర్మించాలని ప్రజలు కోరుతు న్నారు.

కెరమెరి: వర్షాలతో మండలంలోని గ్రామాల్లో అంతర్గత రోడ్లు బురదమయంగా మారాయి. దీంతో గ్రామాలప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇందాపూర్, ఉమ్రి, నాగల్‌గొంది, నిశాని, దేవుడపల్లి తదితర రోడ్లు బురదమయంగా మారడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్ల నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.



కెరమెరిలో బురదమయంగా మారిన రోడ్డు



వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి



మొక్కలు నాటుతున్న రావి శ్రీనివాస్

కాగజ్‌నగర్, జూలై 28: ప్రభుత్వం ప్రవేశపెట్టిన వనమహోత్సవాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్‌పార్టీ సిర్పూరు నియోజకవర్గఇన్‌చార్జీ రావిశ్రీనివాస్ తెలిపారు. ఆదివారం మైత్రీసంస్థ ఆధ్వర్యంలో వనమహోత్సవంలో మొక్కలునాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో స్థానికనాయకులు పాల్గొన్నారు.

మాదిగ ధర్మదీక్ష వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

మాదిగధర్మ దీక్షవాల్‌పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆదివారం నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జీ రావి శ్రీనివాస్‌చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా మాదిగసంఘాల నాయకులు మాట్లాడుతూ ఆగస్టు5న ఢిల్లీలో దీక్ష కార్యక్రమం ఉంటుందని, అంతా విజయవంతం చేయాలని కోరారు. ఆవిష్కరణలో మాదిగి సంఘాల మహాకూటమి నాయకులు భాస్కర్, రాజలింగు, శ్రీమాన్,నరేష్‌పాల్గొన్నారు.

నవోదయ ప్రిన్సిపాల్‌కు సన్మానం

కాగజ్‌నగర్, జూలై 28: కాగజ్‌నగర్ నవోదయ విద్యాలయప్రిన్సిపాల్ చక్రపాణి పదోన్నతిపై వెళ్లతున్న సందర్భంగా జిల్లా పీఆర్టీయూశాఖ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ శాఖ జిల్లాఅధ్యక్షుడు తౌటం శ్యాంసుందర్, ప్రధానకార్యదర్శి తిరుపతి, కార్యదర్శివేణు, జిల్లా సైన్స్ అధికారి కటుకం మధూకర్ పాల్గొన్నారు.

అగ్నిపథ్‌ను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న డాక్టర్ శ్రీనివాస్, ఎక్స్ ఆర్మీ అసోయేషన్ అధ్యక్షుడు శివ

కాగజ్‌నగర్, జూలై 28: అగ్నిపథ్‌ను యువత సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్‌శ్రీనివాస్, ఎక్స్‌ఆర్మీ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడుశివ అన్నారు. ఆదివారం స్థానికంగా వారు మాట్లాడారు. అగ్నిపథ్ పథకం యువకులకు వరం లాంటిదన్నారు. సమావేశంలో ఎక్స్‌ఆర్మీ అసోసియేషన్ మెంబర్లు పాల్గొన్నారు.

మనకీ బాత్‌ను వీక్షించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు

ప్రధాని ప్రసంగించిన మనకీబాత్ కార్యక్రమాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ ఆదివారం బీజేపీ కార్యాలయంలో వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశప్రధాని సూచించిన అంశాలను అందరూ పాటించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

జోరుగా.. బెట్టింగ్

పక్కదారి పడుతున్న యువత



కాగజ్‌నగర్ టౌన్, జూలై 28: కాగజ్‌నగర్ కేంద్రంగా బెట్టింగ్‌ల దందా జోరుగా కొనసాగుతోంది. అధికారులు అడపాదడపా కేసులు నమోదు చేస్తున్నప్పటికీ బెట్టింగుల జోరు ఆగడం లేదు. పట్టణమంతా బెట్టింగ్ బ్రోకర్లదే హవా కొనసాగుతోంది. పట్టణంలో కొన్నినెలల నుంచి స్నూకర్ గేమ్‌ను నిర్వాహకులు ఆడిస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు యువకులే బెట్టింగ్‌లు పెట్టుకుంటూ జేబులు ఖాళీ చేసుకుంటున్నారు. బయట ప్రపంచానికి సంబంధం లేకుండా ఈ ఆటల్లోనే లీనమవుతున్నారు. నాలుగు రోజుల క్రితం ఓ మహిళ.. స్నూకర్ సెంటర్ నిర్వాహకుడిని నిలదీసి సోషల్ మీడియాలో వీడియో పోస్టు చేయటంతో అది కాస్తా వైరల్ అయింది. సమయపాలన లేకుండా ఆడేస్తుండటం ప్రతీగేమ్‌కు బెట్టింగ్ పెట్టి ఆడి స్తుండడంతో సదరు మహిళ కన్న కొడుకు కోసం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇంత యథేచ్ఛగా బెట్టింగ్ నడుస్తున్నా కూడా అధికారులు ఎందుకు పట్టించుకోవటం లేదనే సందేహాలు నెలకొన్నాయి. యువత బానిస అవుతున్నా కూడా ఇంత నిర్లక్ష్యం చేస్తున్నారంటూ తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలు, కళాశాలల్లో చదువుకునే విద్యార్థులే ఎక్కువగా ఈ గేమ్‌లను ఆడుతున్నారు. ఒక్కొక్క గేమ్‌కు రూ.500నుంచి రూ.1000 వరకు వసూలు చేస్తున్నారు. అనుమతి లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా స్నూకర్ గేమ్ నిర్వహిస్తుండడంతో పోలీసులు ఈ గేమ్‌కు చెక్ పెట్టారు.

యాప్‌ల ద్వారా బెట్టింగ్‌లు..

స్నూకర్‌తో పాటు ఇతర క్రీడల్లోనూ కాగజ్‌నగర్‌లో బెట్టింగ్ నిర్వహిస్తున్నారు. టీవీలో క్రికెట్ వస్తే చాలు యాప్‌ల ద్వారా బెట్టింగ్‌లు నిర్వహిస్తున్నారు. స్థానికంగా కొంతమంది బ్రోకర్లు ఈ దందాను నడిపిస్తున్నారు. వీటిని అరికట్టేందుకు పోలీసులు గతంలో కూడా కొన్నిమార్లు దాడులు చేసినప్పటికీ మళ్లీ యథావిధిగా కొనసాగిస్తున్నారు. వేయి నుంచి మొదలుకొని లక్షల్లో ఈదందాను యథేచ్ఛగా నడిపిస్తున్నారు. మహారాష్ట్ర కేంద్రంగా క్రికెట్ బెట్టింగ్ నడుస్తోంది. క్రికెట్‌లో ఏ జట్టు బ్యాట్స్‌మన్ ఎంత స్కోర్ చేస్తాడు.? ఆఫ్ సెంచరీ..? సెంచరీ..? చేసే బ్యాట్స్‌మన్ పేరిట బెట్టింగ్, అలాగే బౌలర్ విషయంలో ఏ బౌలర్ ఎన్ని వికెట్లు తీస్తాడు.? ఇలా బెట్టింగ్‌లు ఫోన్ ద్వారా వాట్సాప్‌లో సందేశాలు చేస్తూ పెడుతున్నారు. బెట్టింగ్‌లో ఎక్కువ శాతం నష్టపోతున్నట్లు తెలిసింది. అయినప్పటికీ ఒక్కసారి నెగ్గితే మన డబ్బులు మనకే వస్తాయన్న ఆశతో అప్పులు చేసి మరీ పెట్టుబుడులు పెడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి బెట్టింగ్ దందాపై గట్టి నిఘాపెట్టాలని పట్టణవాసులు డిమాండు చేస్తున్నారు.

నిఘా పెడుతున్నాం..
శంకరయ్య, సీఐ, కాగజ్‌నగర్

కాగజ్‌నగర్‌లో బెట్టింగ్ దందాలపై నిఘా పెడుతున్నాం. కొంత మందిపై కేసుల కూడా నమోదు చేశాం. ఆన్‌లైన్ దందాపై కూడా తమ సిబ్బందితో ప్రత్యేక నిఘా పెట్టాం. సమాచారం అందిస్తే తప్పకుండా కేసు నమోదు చేస్తాం.

ప్రజారోగ్యానికి పెద్దపీట వేయాలి: ఎమ్మెల్యే కోవ లక్ష్మి



బాధితులతో ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఆసిఫాబాద్ రూరల్, జూలై 28: ప్రభుత్వం ప్రజాఆరోగ్యానికి పెద్దపీట వేయాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. క్యాంప్‌కార్యాలయంలో సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేసుకున్న ప్రజలకు ఆర్థికంగా ఆదుకునేందుకు మరింతచొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో నాయకులు అలీబీన్‌అహ్మద్, రవీందర్, సంజీవ్, అజయ్, సౌందర్య, వనజ, భీమేష్, శ్రీనివాస్, కిష్టయ్య, అయ్యూబ్ పాల్గొన్నారు.

అటవీ ప్రాంతంలో తిరుగుతూ.. సూచనలు చేస్తూ..

బెజ్జూరు, జూలై 28: హైదరాబాద్ దూలపల్లి బీట్‌ఫారెస్టు అకాడమిలో శిక్షణ పొందుతున్న 33మంది బీట్‌అధికారులు ఆదివారం మండలంలోని అటవీ ప్రాంతంలో క్షేత్రపర్యటన చేశారు. ఫారెస్టుఅకాడమీ అసిస్టెంట్‌కోర్సు డైరెక్టర్ రామ్మోహన్ ఆధ్వర్యంలో బీట్‌అధికారులకు సూచనలు ఇస్తూ అటవీప్రాంతాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా మండలంలోని మత్తడి అటవీప్రాంతంలోని టైగర్‌ట్రాకింగ్, గడ్డి క్షేత్రాలు, ఇందుర్‌గాంబేస్ క్యాంపును పరిశీలించారు. అదేవిదంగా రాముడు, బీముడు, టేకుచెట్లను పరిశీలించారు. ఇక్కడి అటవీప్రాంత విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడిప్రాంతంలో నెలకొన్న జీవవైవిద్యాన్ని శిక్షణ పొందుతున్న బీట్ అధికారులకు వివరించారు. కార్యక్రమంలో రేంజ్ అధికారి దయాకర్, డిప్యూటీ రేంజర్ శ్రావన్ తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం అందించాలి



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ఆదివాసీ సంఘాల నాయకులు

పెంచికలపేట, జూలై 28: వర్షాలు, వరదల మూలంగా పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని అంబేద్కర్ యువజనసంఘం ఆధ్వర్యంలో ఆదివాసీ సంఘాల నాయకులు ఆదివారం మంత్రి సీతక్కనుకలిసి వినతిపత్రం అంద జేశారు. పెంచికలపేట నుంచిజిల్లెడ, మొర్లిగూడకు రోడ్డులేని కారణంగా ప్రజలు అనేకఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా ఆదివాసులపై అటవీఅధికారులు చేస్తున్నదాడులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సతీష్, తదితరులు పాల్గొన్నారు.

నెలాఖరు నాటికి వనమహోత్సవ లక్ష్యం పూర్తిచేయాలి

● కలెక్టర్ వెంకటేష్ దోత్రే



మొక్కలు నాటుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, జూలై 28: జూలై మాసాంతం నాటికి జిల్లాలో వన మహోత్సవంలో భాగంగా నిర్ణయించిన 53లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని చేరుకునేలా ప్రయత్నాలు చేస్తున్నట్లు కలెక్టర్ వెంకటేష్ దోత్రే తెలిపారు. వనమహోత్సవంలో భాగంగా జిల్లాకేంద్రంలోని పీటీజీ కళాశాలలో జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో జిల్లాఅటవీశాఖ అధికారి నీరజ్‌కుమార్‌టిబ్రేవాల్ అధ్యక్షతన నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమానికి అదనపుకలెక్టర్ దీపక్ తివారి, ఏఎస్పీ ప్రభాకర్‌రావు, ఎమ్మెల్యే కోవ లక్ష్మి, వీటీడీవో రమాదేవి, మున్సిపల్ కమిషనర్ భుజంగరావుతో కలిసి హాజరై మొక్కలు నాటారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వనమహోత్సవంలో భాగంగా 53లక్షల లక్ష్యాన్ని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 50శాతానికిపైగా మొక్కలు నాటినట్లు తెలిపారు. ప్రస్తుత అనుకూల వాతావరణంలో భాగంగా ఈ నెలాఖరు నాటికిలక్ష్యం పూర్తిచేసేలా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని రోడ్లకు ఇరువైపులా, అన్నికార్యాలయాల్లో మొక్కలు నాటేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నాటినమొక్క బతికేలా చూడాలన్నారు. మనంనాటిన మొక్క భవిష్యత్ తరాలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రస్తుతం పథకాన్ని విజయవంతం చేయడానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి ఆరు మొక్కలు అందిస్తున్నట్లు తెలిపారు. దీనిలో ప్రతిరోజు ఇంట్లో ఉపయోగపడే కరివేపాకు లాంటివాటిని అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌ఆర్వో అప్పలకొండ, డీటీ యోగేష్, సీఐ సతీష్, జీసీడీవో శకుంతల, తదితరులు పాల్గొన్నారు.

కుమరంభీం ప్రాజెక్టు మూడు గేట్ల ఎత్తివేత



కుమరం భీం ప్రాజెక్టు మూడు గేట్లు ఎత్తడంతో కిందికి ప్రవహిస్తున్న నీరు

ఆసిఫాబాద్, జూలై 28: జిల్లా వ్యాప్తంగా ఆదివారం ముసురువాన కురిసింది. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ పట్టణాలతోపాటు జిల్లాలోని 15 మండలాల్లో శనివారం రాత్రి ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. జిల్లా వ్యాప్తంగా 20.6మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదు అయింది. బెజ్జూరు, దహెగాం, పెంచికలపేట మండలాల్లో ప్రాణహిత బ్యాక్ వాటర్‌తో పంటలకు నష్టం వాటిల్లింది. జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న ముసురు వర్షానికి రోడ్లన్నీ బురదమయంగా మారడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలో కురుస్తున్న వర్షాలతో కుమరం భీంప్రాజెక్టులో 3312 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరడంతో మూడు గేట్లు ఎత్తి1947క్యూసెక్కుల వరదనీరు కిందికి వదులుతున్నారు. జిల్లా వ్యాప్తంగా వర్షపాతం నమోదు అయిన వివరాలు ఇలా ఉన్నాయి..

జిల్లాలో అత్యధికంగా కౌటాలలో 32.4మిల్లీమీటర్లు, అత్యల్పంగా పెంచికలపేటలో 9మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. మిగితా మండలాలైన దహెగాంలో 27మిల్లీమీటర్లు, బెజ్జూరులో 25.6, సిర్పూర్(టి)లో 24.8, కాగజ్‌నగర్‌లో 23.2, రెబ్బెనలో 23, వాంకిడి, చింతలమానే పల్లిల్లలో 22.6, జైనూరులో 20.2, లింగాపూర్‌లో 19.2, సిర్పూర్(యు)లో 16.8, తిర్యాణిలో 16.6, కెరమెరిలో 16.4, ఆసిఫాబాద్‌లో 10మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయింది.

వ్యవసాయ పనులకు ఆటంకం

జైనూర్: మండలకేంద్రంతోపాటు మారుమూల గ్రామాల్లో ఆదివారం ఎడతెరపి లేకుండా వర్షంకురిసింది. దీంతో వ్యవసాయ పనులకు ఆటంకం కలుగుతోంది. అదేవిధంగా రోజు వర్షం పడుతుండటంతో మారుమూల గ్రామాల్లో రోడ్లు బురవమయంగా తయారు కావడంతో రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు.

'కార్మికులకు లాభాల వాటా చెల్లించాలి'

శ్రీరాంపూర్, జూలై 28: కార్మికులకు లాభాల వాటా చెల్లించాలని బీఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్‌రెడ్డి అన్నారు. యూనియన్ కార్యాలయంలో ఆదివారం ఏరియాకాంట్రాక్ట్ ఎంప్లాయిస్ సమావేశం నిర్వహించారు. కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలవేన స్వామిరాజు, కాంపెల్లి శ్రీనివాస్, కుంటాల రాజు, రవి, హెన్రీతోపాటు 20మంది కాంట్రాక్టు కార్మికులు యూనియన్‌లో చేరారు. సమావేశంలో కేంద్ర కార్యదర్శి రాగం రాజేందర్, కోశాధికారి గూడశ్రీకాంత్, మిట్టపల్లి మొగిలి, గోనెరామకృష్ణ, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

'సింగరేణి పరిరక్షణ యాత్రను విజయవంతం చేయాలి'

శ్రీరాంపూర్, జూలై 28: సింగరేణి పరిరక్షణ యాత్రను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దుంపల రంజిత్‌కుమార్ ఒకప్రకటనలో తెలిపారు. బొగ్గు బ్లాకుల వేలంను రద్దుచేయాలని, తదితర డిమాండ్లతో యాత్ర ప్రారంభించారు. సోమవారం కాసిపేట, కేకే5 గనుల వద్ద గేట్‌మీటింగ్, బెల్లంపల్లి మార్కెట్ సెంటర్‌లో సభ, మందమర్రి ప్రెస్‌క్లబ్‌లో సమావేశం, మార్కెట్ సెంటర్‌లో కార్నర్‌మీటింగ్, బస్తీల్లోసమావేశం, రామకృష్ణాపూర్‌బస్తీల్లో పర్యటన, సూపర్‌బజార్‌వద్దకార్నర్ మీటింగ్ ఉంటుందన్నారు.కార్మికులువిజయవంతం చేయాలన్నారు.

ఆర్కే5 గనికి జాతీయ అవార్డు



అవార్డు అందుకుంటున్న డైరెక్టర్, మేనేజర్

శ్రీరాంపూర్, జూలై 28: దేశవ్యాప్తంగా బొగ్గు గనులకు ఇచ్చే అవార్డు శ్రీరాంపూర్‌లోని ఆర్కే5 గనిని వరించింది. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో ఆదివారం జాతీయ స్థాయి అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. మైన్‌సేఫ్టీ వార్డు-2024 కింద సింగరేణిలోని ఆర్కే-5 గనికి "కోల్ అండర్ గ్రౌండ్ స్మాల్ కేటగిరి" కింద అవార్డు దక్కింది. ఈ నెల 19న తనిఖీ బృందం వచ్చి ఆర్కే5 గనిని సందర్శించి పని పద్ధతులు, రక్షణలో గని ఉద్యోగులు పాటిస్తున్న ఎస్‌వోపీ, ఇతర రికార్డులను పరిశీలించారు. తదుపరి అవార్డుల కమిటీకి పంపించారు. పరిశీలన అనంతరం అవార్డును కమిటీ ప్రకటించింది. ఈ అవార్డును డీజీఎంఎస్ (మైనింగ్) ప్రభాత్‌కుమార్ చేతులమీదుగా సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్, ప్లానింగ్) జి వెంకటేశ్వర్ రెడ్డి, ఆర్కే5 గని మేనేజర్ అబ్దుల్ ఖాదిర్ అందుకున్నారు. సింగరేణికి అవార్డు రావడంపై ఎన్ బలరాం, డైరెక్టర్లు ఎన్‌వీకె. శ్రీనివాస్, డి సత్యనారాయణరావు, కోల్‌ఇండియా టెక్నికల్ డైరెక్టర్ బి వీరారెడ్డి, శ్రీరాంపూర్ జీఎం బి సంజీవరెడ్డి, గ్రూప్ ఏజెంట్ ఏవీ రెడ్డి అభినందనలు తెలిపారు.



'కార్మికులకు రక్షణ కల్పించాలి'

శ్రీరాంపూర్, జూలై 28: ఆర్‌జీ-1 ఏరియా జీడీకె-2 ఇంక్లైన్‌గనిలో జరిగిన ప్రమాదంలో గాయపడిన తూడిసంపత్, రాదండిశంకర్,సత్తి నోయల్‌రాజ్‌కు న్యాయం చేసి మళ్లీ ప్రమాదాలు జరుగకుండా చర్యలు చేపట్టాలని బీఎంఎస్ కేంద్ర ఉపాధ్యక్షుడు చాట్ల అశోక్, ఏరియా ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్ రెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వారం నుంచి పైకప్పు నుంచి శబ్దాలు వస్తున్నాయని కార్మికులుచెప్పినా అధికారులు పట్టించుకోలేదన్నారు. సపోర్టింగ్ పనులు చేపట్టకుండానే పనులకు పురమాయించడంతో ప్రమాదం చోటు చేసుకుందన్నారు. గనుల్లో రక్షణ చర్యలు తీసుకోవాలని, కార్మికుల ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు.

సీఐటీయూ బస్సు యాత్ర

మందమర్రిటౌన్, జూలై 28: బొగ్గు గనుల వేలం పాటకు వ్యతిరేకంగా సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం నుంచి బస్సుయాత్ర చేపడుతున్నారు. ఈ యాత్ర బెల్లంపల్లి ఏరియాలోని గోలేటినుంచి ప్రారంభం కానుంది. ఈయాత్ర ఆయాగనులు, డిపార్టుమెంట్ల మీదుగాకొనసాగనుంది. ప్రధాన సెంటర్లలో సభలు నిర్వహించనున్నారు. కేంద్ర ప్రభుత్వం బొగ్గుగనులపై అనుసరిస్తున్న విధానాలను కార్మికులకు వివరించనున్నారు. ఈయాత్రకు సీపీఎం రాష్ట్రకార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరు కానున్నారు. ఆదివారం యూనియన్ బ్రాంచ్‌కార్యదర్శి వెంకటస్వామి, రాజేందర్ మాట్లాడుతూ కేంద్రం వెంటనే బొగ్గు గనుల వేలం పాటలను రద్దుచేయాలని డిమాండ్ చేశారు.

శ్రీరాంపూర్‌లో విషాదం

● ఢిల్లీ ఘటనలో సింగరేణి మేనేజర్ కుమార్తె మృతి



తానియా సోనీ

శ్రీరాంపూర్, జూలై 28: శనివారం రాత్రి 7గంటల ప్రాంతంలో అకస్మాత్తుగా వర్షం కురిసి ఢిల్లీలో ఉన్న కోచింగ్ సెంటర్‌లోకి వరదనీరు వచ్చిన ఘటనలో శ్రీరాంపూర్‌కు చెందిన ఎస్‌ఆర్పీ1గని మేనేజర్ విజయ్‌కుమార్ కుమార్తె మృతిచెందారు. దీంతో శ్రీరాంపూర్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. బీహార్ రాష్ట్రానికి చెందిన విజయ్‌కుమార్ 24ఏళ్లుగా సింగరేణిలో పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఎస్‌ఆర్పీ1 మేనేజర్‌గా ఉన్నారు. ఆయనకు ముగ్గురు పిల్లలు కాగా, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. పెద్ద కుమార్తె తానియా సోనీ(25) ఢిల్లీలోనే డిగ్రీ, పీజీ పూర్తిచేసింది. ఢిల్లీ ఓల్డ్ రాజేంద్రనగర్‌లోని ప్రముఖ ఐఏఎస్ కోచింగ్ సెంటర్‌లో సివిల్స్ శిక్షణకోసం ఈ ఏడాది చేరింది. ఈ క్రమంలో శనివారం రాత్రి 7గంటల ప్రాంతంలో అకస్మాత్తుగా వర్షం కురవడంతో భారీగా వరదనీరు వారు శిక్షణ పొందుతున్న కోచింగ్ సెంటర్ బేస్మెంట్‌లోకి వెళ్లింది. అక్కడ ఉన్న విద్యార్థులు నీటిలో మునిగిపోగా, ఫైర్ సిబ్బంది వచ్చి నీటిని తోడేశారు. కానీ అప్పటికే ముగ్గురు విద్యార్థులు చనిపోయారు. ఇందులో తానియా సోనీ కూడా ఉన్నారు. సోనీ మరణవార్త తెలుసుకున్న ఆమె తండ్రి విజయ్ కుమార్ హుటాహుటిన ఢిల్లీ వెళ్లారు.

సహాయం కోసం ముఖ్యమంత్రి ఆదేశాలు

విజయ్‌కుమార్ కూతురు మృతిచెందిన ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించారు. ఢిల్లీలోని రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్‌తో మాట్లాడారు. విజయ్‌కుమార్ కుటుంబానికి రాష్ట్రప్రభుత్వం పక్షాన అవసరమైన సహాయ,సహకారాలు అందించాలని రెసిడెంట్ కమిషనర్‌ను ఆదేశించారు.

కన్నుల పండువగా పోచమ్మ బోనాలు

● శివసత్తుల నృత్యాలతో అట్టహాసంగా సాగిన పండుగ



కాగజ్‌నగర్ శోభాయాత్రలో నృత్యాలు చేస్తున్న నాయకులు, పాల్గొన్న భక్తులు



ఆసిఫాబాద్‌లో పూజలు నిర్వహిస్తున్న మహిళలు

కాగజ్‌నగర్, జూలై 28: పట్టణంలో ఆదివారం పోచమ్మ బోనాల కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. నల్లపోచమ్మ ఆలయంలో బోనాల పండుగను నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మవారికి మాజీ ఎమ్మెల్యేకోనప్ప సతీమణి కోనేరు రమాదేవి, మాజీఇన్‌చార్జీ జడ్పీచైర్మన్ కోనేరు కృష్ణారావు, కాంగ్రెస్‌పార్టీ సిర్పూరు నియోజకవర్గ ఇన్‌చార్జి రావిశ్రీనివాస్ పట్టువస్త్రాలను సమర్పించారు. పూజలునిర్వహించారు. సాయంత్రం లారీచౌరస్తా నుంచి బోనాల శోభాయాత్ర అట్టహాసంగా ప్రారంభమైంది. శివసత్తులు బోనాలను నెత్తిన పెట్టుకొని నృత్యాలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సీఐ శంకరయ్య గట్టి బందోబస్తు నిర్వహించారు. మండలంలోని డాడానగర్ చౌరస్తాలోగల పోచమ్మ ఆలయంలో బోనాల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీఎమ్మెల్యే కోనేరుకోనప్ప సతీమణి కోనేరు రమాదేవి, మాజీఇన్‌చార్జీ జడ్పీచైర్మన్ కోనేరు కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ సిర్పూరు నియోజకవర్గ నాయకుడు రావిశ్రీనివాస్ పూజలు నిర్వహించారు. అనంతరంప్రసాదవితరన చేశారు.

రెబ్బెన/చింతలమానేపల్లి/ఆసిఫాబాద్ రూరల్/కౌటాల: రెబ్బెనలో ఆదివారం రేణుక ఎల్లమ్మ బోనాలను ఎస్సీ సామాజికవర్గం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చింతలమానేపల్లి మండలంలోని బారెగూడ, డబ్బా గ్రామల్లో మాలిసంఘం ఆధ్వర్యంలో మహిళలు బోనాలతో పోచమ్మ ఆలయానికి వెళ్లి ప్రత్యేకపూజలు నిర్వహించి బోనాలను సమర్పించారు. ఆసిఫాబాద్ పట్టణంలో, కౌటాలలో ఆషాడ మాసం చివరి ఆదివారం కావడంతో పోచమ్మ ఆలయంలో భక్తులు మొక్కులు సమర్పించారు. దీంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.



రెబ్బెనలో బోనాలతో భక్తులు



చింతలమానేపల్లిలో..



కౌటాలలో..

'పంచాయతీ కార్యదర్శులు స్థానికంగా ఉండాలి'

సిర్పూర్(టి), జూలై 28: పంచాయతీ కార్యదర్శులు ఆయా గ్రామ పంచాయతీ హెడ్‌క్వార్టర్లలో ఉండాలని డీఎల్‌పీవో ఉమర్‌హుస్సేన్ అన్నారు. ఆదివారం మండలంలోని లక్మీపూర్ గ్రామపంచాయతీలో మలేరియా కేసునమోదు కావడంతో జిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకు వైద్యసిబ్బందితో కలిసి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బెటెక్స్‌స్ప్రే తదితరాలు చేపట్టారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

తుమ్మిడి హెట్టి వద్ద ప్రాణహిత ప్రాజెక్టు



సమావేశంలోమాట్లాడుతున్న కొంగ సత్యనారాయణ

కాగజ్‌నగర్, జూలై 28: ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు కృషి ఫలించినట్లు బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ తెలిపారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. డాక్టర్ హరీష్‌బాబు ప్రాణహిత ప్రాజెక్టును కౌటాల తుమ్మిడిహెట్టి వద్ద నిర్మించాలని పాదయాత్ర చేసినట్టు గుర్తు చేశారు. తాజాగా రాష్ట్రప్రభుత్వంకూడా ప్రాణహిత ప్రాజెక్టును తుమ్మిడిహెట్టివద్ద నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తుండటంపై హర్షం వ్యక్తం చేశారు. సమావేశంలో బీజేపీ నాయకులు గోలెం వెంకటేష్,అశోక్, అరుణ్‌లోయా, కొప్పుల శంకర్, మాచర్ల శ్రీనివాస్, కాయితోజు శ్రీనివాస్ చారి, తదితరులు పాల్గొన్నారు.